


# ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం । 28 । మే । 2024 పేజీలు: 6


## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి పరిశీలించిన మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి



మిర్యాలగూడ, మే 27,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో సోమవారం జరిగిన నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం పోలింగ్ ప్రక్రియ సరళిని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈదుల గూడ, గాంధీనగర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ శిబిరాల వద్దకు చేరుకొని పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. తమ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి అత్యధిక ఓట్లు పడుతున్నాయా లేదా అనే విషయాన్ని కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, యువ నేత సిద్ధార్థ, నాగార్జున చారి, జొన్నలగడ్డ రంగారెడ్డి,షోయబ్ తదితరులు ఉన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేలు

### ప్రశాంతంగా సాగిన పోలింగ్

తిరుమలగిరి మే 27 (ప్రజా జ్యోతి) : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రులహొఎమ్మెల్సీ ఉప ఎన్నికహొపోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఈ మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూత్ నెంబర్ 449 గల పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు. పోలింగ్ సజావుగా జరిపించాలని అధికారులకు సూచించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, పట్టభద్రులందరూ చైతన్యవంతులని, ఆలోచించి విధిగా ఓటు హక్కును సద్వినియోగం ..మిగతా 2లో

# శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల
# పోలింగ్ ప్రశాంతం

### వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి



నల్లగొండ మే 27(ప్రజాజ్యోతి): సోమవారం శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ జరిగిన 12 జిల్లాలలో ఉదయం 8.00 గం.ల కు ప్రతినిధులకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగిసింది. కొన్ని జిల్లాలలో సాయంత్రం 4 గంటల వరకే క్యూలైన్ల లో ఉన్న ఓటర్లకు టోకెన్ల ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు కల్పించడం జరిగింది. ప్రారంభంలో పోలింగ్ కొంత మందకోడిగా ప్రారంభమైనప్పటికీ అనంతరం ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా ఈ విడత యువత, ప్రత్యేకించి పట్టభద్రులైన మహిళలు అధిక సంఖ్యలో హాజరై వారి ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం........ కొన్నిచోట్ల దివ్యాంగులు వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాలలో ఓటర్లు సాధారణ ఎన్నికలను మించి క్యూలైన్లో నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాసనమండలి పట్టబద్రుల పోలింగ్ ముగిసే వరకు అత్యధికంగా ములుగు జిల్లాలో 74.54 శాతం పోలింగ్ నమోదయింది. అత్యల్పంగా ఖమ్మం జిల్లాలో 65.54 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది. వరంగల్ -ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక లో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను 12 జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 463,839 మంది ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకున్నారు. పోలింగ్ ముగిసే సా.4.00 గం.ల సమయానికి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 318445 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంకా కొన్ని చోట్ల క్యూ లైన్ లో వోటర్లు ఉన్నారు. పోలింగ్ కొనసాగుతుంది. వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజక వర్గం మొత్తంలో 463839 ఓటర్లు ఉండగా 120576 మహిళా ఓటర్లు 197868 పురుష ఓటర్లు, ఇతరులు 01, మొత్తం కలిపి 318445 మంది ఓటర్లు ఓటు వేశారు.12 జిల్లాల వ్యాప్తంగా కలుపుకొని ఎమ్మెల్సీ ఎన్నికలలో 68.65 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. సిద్దిపేట జిల్లాలో 69.82 శాతం, జనగాం జిల్లాలో 71.60 శాతం, హనుమకొండ ..మిగతా 2లో

## మిర్యాలగూడ డివిజన్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

73.22శాతం ఓటింగ్ నమోదు

పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ పూర్ణచందర్రావు

2



## మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుచున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

67మోటార్ సైకిల్లు స్వాధీనము

జిల్లా ఎస్పీ చందనా దీప్తి




6

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేలు

మొదటి పేజీ తరువాయి...

చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు శాగంటి రాములు, సతీష్ గౌడ్ గిలకత్తుల రాము గౌడ్, రాపాక సోమేశ్, పత్తేపురం సుధాకర్, దాచేపల్లి వెంకన్న, హీరూ నాయక్, దుండగుల యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డివిజన్‌లో ప్రశాంతంగా

# ముగిసిన పోలింగ్

### 73.22శాతం ఓటింగ్ నమోదు

### పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ పూర్ణచందర్రావు



మిర్యాలగూడ, మే 27, ( ప్రజా జ్యోతి ): నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. డివిజన్ వ్యాప్తంగా 73.22 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు . డివిజన్ లో

ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మధ్యాహ్నం12 గంటలవరకు డివిజన్ పరిధిలోని 28 పోలింగ్ కేంద్రాలలో 24,320 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 6,659 మంది ఓటు వేయగా 27.38 శాతం నమోదైంది. మధ్యాహ్నం 2 గంటల వరకు 11,393 మంది ఓటు వేయగా 46.86 శాతం నమోదు అయ్యింది. ఓటింగ్ ముగిసే సమయానికి 4 గంటల వరకు15706 మంది ఓటు వేయగా 64.58శాతం నమోదు అయ్యింది. కాగా నాలుగు గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న వారందని ఓటు వేసేందుకు అనుమతించడంతో సుమారుగా ఏడు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది.డివిజన్ పరిధిలోని 24,320 మంది ఓటర్లలలో 11,652 మంది పురుషులు, 6,154 మంది మహిళలు మొత్తం 17,806 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 73.22శాతం పోలింగ్ నమోదయినట్లు ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావు వెల్లడించారు.

### పరిశీలించిన అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు:-

పోలింగ్ సరళిని నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచందర్ రావు పరిశీలించారు. స్థానిక బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 511, 512, 513 పోలింగ్ కేంద్రాలు, జిల్లా



పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలోని 509, 510 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. డివిజన్ వ్యాప్తంగా మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక మిర్యాలగూడ, వేములపల్లి తహశీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎస్ఐలు మోహన్ బాబు, శీనునాయక్ లు ఉన్నారు.

## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల

# పోలింగ్ ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలో 71.21 శాతం, వరంగల్ జిల్లాలో 70.84 శాతం, మహబూబాబాద్ 69.52 శాతం, ములుగు 74.54 శాతం, జయశంకర్ భూపాలపల్లి 69.16 శాతం, భద్రాద్రి కొత్తగూడెం 68.05 శాతం, ఖమ్మం 65.54 శాతం, యాదాద్రి భువనగిరి 67.45 శాతం, సూర్యాపేట 70.62 శాతం, నల్గొండ జిల్లాలో66.75 శాతం, వరుసగా పోలింగ్ శాతం నమోదయింది. ఖమ్మం, నల్గొండ జిల్లాలలో మహిళా ఓటర్లు పెద్ద మొత్తంలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడం జరిగింది అత్యధికంగా ఖమ్మంలో సాయంత్రం 4 గంటల సమయానికి 21543 మహిళలు వారి ఓటు హక్కును వినియోగించుకోగా, నల్గొండలో 19780 సంఖ్యలో మహిళలు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను అన్ని జిల్లాల కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించిన ఆర్. డి. ఓ. లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని పోలింగ్ ను సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఈ విడత ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటర్లు సరైన విధంగా ఓటు వేసేందుకు, వారి ఓటు చెలుబాటయ్యే విధంగా చేసేందుకుగాను పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగింది. ప్రాధాన్యత క్రమంలో 1,2,3,4 అంకెల



రూపంలో వేసే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు ఓటు సక్రమంగా వేసేందుకుగాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద "ఓటు ఎలా వేయాలి" అన్న అంశంపై ఫ్లెక్సీని, పోస్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే విధంగా అన్ని జిల్లాల్లో సైతం పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగింది. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పించడమే కాకుండా, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. పోలింగ్ స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్ తో పాటు, హెల్ప్ డెస్కుల ఏర్పాటు పోలింగ్ కేంద్రం లోకి సెల్ ఫోన్ లు, వాటర్ బాటిల్ లు, ఇంక్ పెన్ లు తీసుకురాకుండా పోలింగ్ స్టేషన్ గేట్ వద్ద పూర్తి స్తాయిలో తనికి లు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు..... మొత్తం ఎన్నికల ప్రక్రియను నల్గొండ



జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కంట్రోల్ రూమ్ ద్వారా వెబ్ కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి రెండు గంటలకు ఒకసారి ఎన్నికలు జరిగిన 12 జిల్లాల నుండి పోలింగ్ శాతాన్ని సేకరించి రాష్ట్ర స్థాయిలో సీఈఓ కార్యాలయం తో పాటు, మీడియాకు, ఇతర జిల్లాలకు చేరవేయటం జరిగింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబధ్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన అన్నీ జిల్లాలా ఎన్నికల అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది ముఖ్యంగా పట్టభద్రులైన ఓటర్లు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక

### ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు

### భూదాన్ పోచంపల్లిలో 84.23 శాతం పోలింగ్ నమోదు

భూదాన్ పోచంపల్లి, మే 27 (ప్రజా జ్యోతి): వరంగల్ -ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం భూదాన్ పోచంపల్లిలో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గ్రాడ్యుయేట్స్ ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ లో 423 బూతులో మొత్తం ఓట్లు 991 ఇందులో పురుషులు 561 ఓట్లకు గాను 476 ఓట్లు పోలుగగ మహిళల ఓట్ల సంఖ్య 430 కి గాను 369 ఓట్లు పోలై మొత్తం పోలైన ఓట్లు 845 ఓట్లు పోలయ్యాయి. అలాగే 424 బూతులో మొత్తం ఓట్లు పురుషుల ఓట్లు 568 కి గాను 480 పోలైనవి మహిళల ఓట్లు 407కు గాను 331 పోలై మొత్తం ఓట్లు 975 కు గాను 808 పొలయ్యాయి. మొత్తం ఓట్లు 1966 కు గాను 1656 ఓట్లు పోలుకగా పోలింగ్ శాతం 84.23 నమోదయినట్లు ఎన్నికల అధికారి, స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల సమయం 4గంటలకు ముగిసిన తర్వాత కూడా క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు టోకెన్ ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. వికలాంగులు సైతం తమ



వైకల్యాన్ని లెక్కచేయకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. పోలింగ్ బూత్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లకు తహసిల్దార్ మంచినీటి సౌకర్యం,టెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అత్యవసర చికిత్స కొరకు తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయించారు. ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి ప్రభుత్వ అధికారులు పోలీసు సిబ్బంది ఆశా కార్యకర్తలు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.





# సంస్థాన్ నారాయణపురంలో 78.6 శాతము పోలింగ్

సంస్థాన్ నారాయణపురం, మే 27, (ప్రజాజ్యోతి) : నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల కోసం సోమవారం జరిగిన ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం మండలంలో 78.60 శాతము పోలింగ్ జరిగింది. మండల వ్యాప్తంగా 1897 మంది పట్టభద్రులకు ఓటు హక్కు ఉన్నది. సోమవారం జరిగిన ఎన్నికల్లో రెండు పోలింగ్ బూత్లలో కలిసి1491 మంది పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 939 మంది పురుషులు కాగా, 552






మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ఉదయం మందకోడిగా ప్రారంభమైన మధ్యాహ్నం తర్వాత వేగం పొంజుకున్నది. టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ అధ్యక్షురాలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి నాయక్ లు, పట్టభద్రులైన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు యువతి యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాసిల్దార్ ఎం కృష్ణ, ఎస్సై జగన్ ను బందోబస్తును ఏర్పాటు చేశారు.



## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

### ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు

### నాంపల్లిలో 75 శాతం పోలింగ్ నమోదు



నాంపల్లి, మే,27(ప్రజా జ్యోతి):నల్గొండ -ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద గ్రాడ్యుయేట్స్ ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ లో 585 పోలింగ్ బూత్ లో మొత్తం 1287 ఓట్లకు గాను పురుషులు 651 మంది, మహిళలు 316 మంది ,మొత్తం 967 ఓట్లు ఓవరాల్ గా 75శాతం పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల అధికారి, స్థానిక తహసిల్దార్ గుగులోతు దేవాసింగ్ పేర్కొన్నారు. ఎన్నికల సమయం 4గంటలకు ముగిసిన తర్వాత కూడా క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు టోకెన్ ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. వికలాంగులు సైతం తమ వైకల్యాన్ని లెక్కచేయకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. పోలింగ్ బూత్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి ఎస్సై బి. లచ్చిరెడ్డి పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లకు నాంపల్లి తహసిల్దార్ మంచినీటి సౌకర్యం,టెంట్, నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అత్యవసర చికిత్స కొరకు తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయించారు. ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల నిర్వహణ పూర్తి




తుంగతుర్తి మే 27 (ప్రజా జ్యోతి) : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తుంగతుర్తి తాహసిల్దార్ రమణారెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని జాజిరెడ్డి గూడెం, నాగారం, తుంగతుర్తి, తిరుమలగిరి, మద్దిరాల, నూతనకల్ మండలాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం పోలింగ్ మందకోడిగా సాగిన మధ్యాహ్నం వరకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. జాజిరెడ్డి గూడెం మండలంలో 1302 ఓటర్లకు గాను 914 మంది ఓటర్లు, నాగారం మండలంలో 1088 మంది ఓటర్లకు గాను 805 ఓటర్లు,తుంగతుర్తిలో 760 ఓటర్లకు గాను 577 ఓటర్లు తిరుమలగిరిలో1692 ఓటర్లకు గాను 1256 మంది నూతనకల్ మండలంలో 1335 మంది ఓటర్లకు గాను 964 మంది ఓటర్లు, మద్దిరాల మండలంలో 1093 మంది ఓటర్లకు గాను 785 మంది పట్టభద్రులు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 70.20 శాతం నాగారం మండలంలో 73.99 శాతం తుంగతుర్తిలో 74.08 శాతం తిరుమలగిరిలో74.23 శాతం నూతన కల్లు 72.26 శాతం మద్దిరాల మండలంలో 72 శాతం నమోదయిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు,ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

### మఠంపల్లి రెండు బూత్ లో 70.76 శాతం నమోదు



మఠంపల్లి మే 27 ప్రజా జ్యోతి: నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా మఠంపల్లి మండల వ్యాప్తంగా 1837 గ్రాడ్యుయేట్ ఓటర్లు మఠంపల్లి మండల కేంద్రంలోని వివి హై స్కూల్ నందు 2 బూతులు 492,493 అధికారులు ఏర్పాటు చేశారు.492లో పురుషులు 441 మహిళలు 131 ఓటు హక్కును వినియోగించుకున్నారు. 493 ఈ బూతులో పురుషులు 519 మహిళలు 209 మొత్తం 728 ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు బూతులలో కలిపి 1300 మంది ఓటు ప్రశాంతంగా హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు



నాగారం మే 27 ప్రజా జ్యోతి: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎన్నికల లో నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నాగారం ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛన సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణ ఎన్నికలు ముగిసాయి.మండలంలో మొత్తం 1088 ఓటర్లు నమోదు పురుషులు805,74% స్త్రీలు 235 72% మొత్తం పర్సంటేజీ 74% అయింది అని ఎన్నికల పిఓ అంజయ్య తెలిపారు .ఈ కార్యక్రంలో ఎన్నికల సిబ్బంది,పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికు ఆదరించిన ప్రతి పట్టభద్రులకు ధన్యవాదాలు

### మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య

మఠంపల్లి మే 27 ప్రజా జ్యోతి: నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో,కెసిఆర్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి,భారీ మెజారిటీ తో గెలవ బోతున్నాడని మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక




అమెరికా లో చదువుకొని, బిట్స్ పీలాని లో గోల్డ్ మెడల్,సాధించి పేద విద్యార్థుల,కోసం మరియు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల తీర్చడం లో,పాటు పడే వ్యక్తి రాకేష్ రెడ్డి అని కొనియాడారు. మొదటి ప్రాధాన్యత గా రాకేష్ రెడ్డి కిఓట్లు వేసిన పట్టభద్రులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అలాగే రాకేష్ రెడ్డి గెలుపు పట్టభద్రుల విజయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జగన్ నాయక్,మాజీ మండల అధ్యక్షుడు కోలాహలం కృష్ణంరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లావుల నాగయ్య, రాజీవ్,నరేందర్,లక్ష్మణ్, ఆరాల నాగరాజు,ఆరాల వీరస్వామి, కష్టాల మట్టయ్య, రామచంద్రయ్య,రామాంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగించుకున్న మాజీ గ్రంథాలయ చైర్మన్ రేకల భద్రాద్రి

నల్లగొండ, మే 27 (ప్రజా జ్యోతి): నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేకుల భద్రాద్రి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు నల్లగొండ పట్టణంలోని డైట్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచి నాయకుని ఎన్నుకోవాలని ఆయన అన్నారు.





## తిరుమలగిరిలో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

తిరుమలగిరిహోమే 27 (ప్రజా జ్యోతి) : ఈరోజు జరిగిన ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రం 449 బూత్ నెంబర్ లో తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సతీమణి గాదరి కమల తో పాటు బిఆర్ఎస్ నాయకులు వారి ఓట్లను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధమని, పట్టభద్రులు వారి విలువైన ఓటును సకాలంలో వినియోగించుకోవాలన్నారు. అసెంబ్లీలో ఏకపక్ష నిర్ణయాలు జరిగితే వాటిని ప్రశ్నించే విధంగా మేధావి వర్గానికి సంబంధించి శాసనమండలినిహోఏర్పాటు చేసి శాసనమండలిలో పొరపాట్లను సవరించడానికి, ప్రభుత్వాలు చేసేటటువంటి ఏకపక్ష నిర్ణయాలు ప్రజలకు అనుకూలంగా కాకుండా వ్యతిరేకంగా చట్టాలు చేసినప్పుడు ప్రశ్నించే గొంతుక ఉండటానికిహోసరైన నాయకుడు ఉండాలని అన్నారు. విద్యావంతులచే ఎన్నిక కాబడిన వారు పెద్దల సభలో ప్రశ్నించడానికిహోవివరైతే నిజాయితీగా పని చేస్తూ మేధా వర్గానికి సంబంధించి మన పక్షాన కొట్లాడగలరో వారికి ఓటు వేసి శాసనమండలికి పంపేహో విధంగా పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి వారి సతీమణి, మాజీ మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, నాయకులు దూపటి రవీందర్, కల్లెట్లపల్లి శోభన్ బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపుహోసురేందర్, తెడ్డు భాస్కర్, నాని, త్రిశూల్, ఆనగందుల మల్లేష్, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఓటింగ్

నడిగూడెం ,మే 27 ,ప్రజా జ్యోతి: ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మండలంలో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల సెక్టోరియల్ అధికారి ఆంజనేయులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ బాలురు పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ స్టేషన్ లలో పట్టభద్రులు అధిక సంఖ్యలో ఓటు హక్కును ఉపయోగించుకున్నారన్నారు మండల వ్యాప్తంగ 1313 పట్టభద్రుల ఓటర్లు ఉండగా 996 ఓట్లు పోల్ అయినట్లు తెలిపారు. పోలింగ్ బూత్ 486లో 365 మంది పురుషులు, 148 స్త్రీలు , 487 పోలింగ్ బూత్ లో 347 మంది పురుషులు, 136 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మొత్తంగా 75.85% పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఎంపీడీవో ఇమామ్, ఎంపీ ఓ దుర్గా ప్రసాద్, ఆర్ఐ గోపాలరావు లు పర్యవేక్షించారు.



## మిర్యాలగూడలో గుట్టుగా నకిలీ నోట్లు, బిట్ కాయిన్ ముఠాల సంచారం

# అసలు నోట్లకు మూడురెట్లు చెల్లిస్తామంటూ ప్రచారం

**ఫ్లైఓవర్ సమీపంలో ఓ లాడ్జి అడ్డాగా కార్యకలాపాలు**

**పోలీసులు పసిగట్టడం తో హైవే పైకి మాకాం మార్చిన ముఠా**

**ఇటీవల ముఠా చేతిలో మోసపోయి విజయవాడ పోలీసులకు చిక్కిన మిర్యాలగూడ వాసులు....?**



మిర్యాలగూడ, మే 27,( ప్రజా జ్యోతి ): ఈజీ "మనీ" వేటలో కొందరు..... రాత్రికి రాత్రి లక్షాధికారులు అయిపోయేందుకు వక్ర మార్గాలు వెతుకుతుండగా.... అలాంటి వారి బలహీనతలను ఆసరా చేసుకుని నకిలీ నోట్లను అంటగట్టే ముఠాలు రెచ్చిపోతున్నాయి. పారిశ్రామికంగా...వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణం పై నకిలీ కేటుగాళ్ల కన్ను పడింది... ఫ్లైఓవర్ సమీపంలో ని ఓ లాడ్జింగ్ అడ్డగా చేసుకొని... గుట్టుగా అసలు నోట్లకు బదులుగా మూడురెట్లు అధికంగా నకిలీ నోట్లు అంటగడుతూ.... చాప కింద నీరులా,దర్జాగా దందా కొనసాగిస్తున్నారని సమాచారం. బిట్ కాయిన్ రూపంలో బ్లాక్ మని,హవాలా డబ్బును మార్చేస్తామంటూ నమ్మబలుకుతూ అమాయకల నుండి అందిన కాడికి దండుకుంటున్నారని సమాచారం... ఈ విషయం చూచాయగా ఖాకీలు పసిగట్టడంతో.... అడ్డాను హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై కి మార్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలోనే ఇటీవల అసలు నోట్లు చెల్లించి నకిలీ కరెన్సీ తీసుకువచ్చేందుకు వెళ్లిన మిర్యాలగూడకు చెందిన ఓ ఆరుగురు సభ్యులు అక్కడ నకిలీ ముఠాల చేతిలో మోసపోయి చివరకు విజయవాడ పోలీసులకు దొరికిపోయినట్లు విశ్వసనీయ సమాచారం.

అసలు రూపాయల నోట్లకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక టెక్నాలజీతో ముఠాలు దొంగ నోట్లను తయారు చేస్తూ విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్లో కలిపేస్తున్నట్లు అనేక సంఘటనల ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంకు అధికారులు కూడా గుర్తుపట్టలేనంతగా 500, 200 ల నోట్లను తయారు చేస్తున్న అక్రమార్కులు అసలు నోట్లకు మూడు రెట్లు అధికంగా ఇస్తామని ఆశ పెడుతున్నట్లు సమాచారం. ఈజీగా లక్ష అధికారులు అయిపోవాలని కొందరు అత్యాశతో నకిలీ నోట్ల ముఠా ఉచ్చులో పడుతున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ సమీపంలోని ఓ లాడ్జి ని అడ్డా గా చేసుకుని గుంటూరు జిల్లా తాడేపల్లి, సీతానగరం కు చెందిన నకిలీ కరెన్సీ ముఠా గుట్టుగా కొంతకాలం గా తమ దందాను కొనసాగించిందని, ఇటీవల కాలంలో హవాలా సొమ్మును బిట్ కాయిన్ రూపంలో మార్చేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ల్యాప్ టాప్ లో సాంకేతిక సమస్య తలెత్తడంతో పట్టణంలోని ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ను సంప్రదించినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో వారి దందాపై సదరు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కు అనుమానం రావడంతో ఈ విషయాన్ని కొందరు పోలీసుల చెవిన వేసినట్లు సమాచారం. దీంతో సదరు పోలీసులు ఆ లాడ్జిపై నిఘా పెట్టడంతో ఇది పసిగట్టిన సదరు ముఠా నోట్ల మార్పిడి వ్యవహారాన్ని విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి పై మార్చినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం నకిలీ కరెన్సీ ముఠా మిర్యాలగూడ కు చెందిన ఓ ఆరుగురు వ్యక్తుల తో లక్ష అసలు నోట్లు ఇస్తే మూడు లక్షలు నకిలీ నోట్లు ఇస్తామని□□ ఒప్పందం చేసుకున్నట్లు, దానిలో భాగంగా అసలు నోట్లతో కారులో బయలుదేరిన మిర్యాలగూడ చెందిన ఆరుగురిని సదరు నకిలీ. ముఠా కు చెందిన వ్యక్తులు మరో కారులో వెంబడిస్తూ విజయవాడ సమీపంలోని సూరాయిపాలెం వద్ద ఇరువర్గాలు మాట్లాడుకుని నోట్లు మార్పిడి చేసే క్రమంలో నకిలీ నోట్ల ముఠా పథకంలో భాగంగా కొందరు తెల్లటి స్కార్పియో కారులో వచ్చి పోలీసులమంటూ హడావుడి చేసినట్లు సమాచారం. సమీపంలో ఉన్న స్థానికులు పెద్ద ఎత్తున గుమికూడి ప్రశ్నించడంతో పోలీసుల పేరుతో హడావిడి చేసిన వారు, నకిలీ నోట్ల ముఠా సభ్యులు ఓ కారును అక్కడే వదిలి పలాయనం చిత్తగించినట్లు సమాచారం. దీంతో కంగు తిన్న మిర్యాలగూడ వాసులు ఏం చేయాలో పాలు పోక తాము ఆసుపత్రికి వెళుతుండగా తమను వెంబడించి కొందరు దోపిడీకి ప్రయత్నించారంటూ ప్లేట్ ఫిరాయించినట్లు సమాచారం. కాగా స్థానికుల నుంచి సమాచారం అందుకున్న భవానిపురం పోలీసులు అప్పటికే సంఘటన స్థలానికి చేరుకొని నకిలీ ముఠా వదిలి వెళ్ళిన కారును, మిర్యాలగూడ వాసులను భవానిపురం స్టేషన్ కు తీసుకువెళ్లి విచారించడంతో మిర్యాలగూడ వాసులు తప్పుడు సమాచారం ఇచ్చారని అసలు విషయం నకిలీ నోట్ల బాగోతం అంటూ బయటపడినట్లు తెలిసింది. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరిలో గతంలో నకిలీ కరెన్సీ కేసులో అరెస్ట్ అయిన ఓ నిందితుడు కూడా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు క్షేత్రస్థాయిలో దృష్టి సారిస్తే కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది . కాగా ఇప్పటికీ మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో పల్లెటూర్లలో ని ఒంటరిగా ఉన్న కిరాణా, బెల్టు షాపులు , రద్దీగా ఉండే షాపులు అడ్డాగా చేసుకొని నకిలీ నోట్లు చలామణి అవుతున్నట్లుగా సమాచారం. అక్కడక్కడ నకిలీ నోట్లు బయటపడ్డప్పటికీ అవి బయట పెడితే తాము ఎక్కడ కేసుల పాలు కావాల్సి వస్తుందోనని ప్రజలు భయపడి నోట్లను చించి వేస్తున్నట్లుతెలుస్తుంది. నకిలీ నోట్ల ముఠా చేతుల్లో పడి మోసపోకుండా వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**చిలుకూరులో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు**

చిలుకూరు మే 27 (ప్రజా జ్యోతి ):చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా నాలుగు పోలింగ్ కేంద్రాలలో మొత్తం 2207 ఓట్లు ఉండగా 1622 ఓట్లు పోలైనాయి. మండల వ్యాప్తంగా 73.49 శాతం నమోదు అయ్యింది. ఉదయం నుండే ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ ఎన్నికలను పరిశీలించారు. తహసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు , ఎస్సై నరేష్, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతయ్య, మంజుల ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



## పెద్ద మనసు చాటిన జెడ్పీటీఎస్ కడియు ఇందిరా పరమేశ్వర్

**నిరుపేదలకు అండగా నిలుస్తూ ఎందరో పేదలకు ఆర్థిక సహాయం**

నాగారం మే27 ప్రజా జ్యోతి: మండలం కేంద్రానికి చెందిన పంతం వెంకన్న కూతురు జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన సూరారం మహేశ్వరి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవ సంతానం గా ఆడబిడ్డకు జన్మనిచ్చి మృతి చెందడంతో సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి , కుటుంబాన్ని పరామర్శించిన , ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనాథ చిన్నారులకి పెద్ద మనసుతో నాగారం మండల జెడ్పిటిసి శ్రీ కడెం ఇందిరా పరమేశ్వర్ 10000/- రూపాయలు నగదు ఆర్థిక సహాయం వెంకన్న కుటుంబ సభ్యులకు అందచేసి అక్కున చేర్చుకున్నారు. మహేశ్వరి దశదిన కర్మకు ఒక కింటో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకట భిక్షం, కడారి సోమయ్య, మంగదుడ్ల దశరథ, చిప్పలపల్లి మల్లేష్, శ్యామ్, మధు తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ బియ్యం స్కామ్‌లో అరెస్టు అయిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య

## 250 కోట్ల విలువైన ధాన్యం మాయం:

తిరుమలగిరి మే 27 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వానికి చెల్లించవలసిన సిఎంఆర్ బియ్యం ఇవ్వకుండా ధాన్యాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణలపై సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్యను ఆయన సోదరుడు సోమయ్యను పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేసి అదుపులకు తీసుకున్నారని ఏప్రిల్ 16న తిరుమలగిరి నాగారం మండలాలలోని ఇమ్మడి సోదరులకు చెందిన రెండు రైస్ మిల్లులపై అదనపు కలెక్టర్ ఆర్డిఓ సివిల్ సప్లై అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారని ఈ తనిఖీలలో 202021 సంవత్సరానికి సంబంధించి తిరుమలేరులోని సంతోష్ రైస్ మిల్ నుండి సుమారు 91.30 కోట్ల విలువైన 41365 టన్నుల ధాన్యం నగరం మండలంలోని ప్రగతి నగర్ మిల్లు నుంచి ఏడు పాయింట్ 71 కోట్ల విలువైన 3500 టన్నుల ధాన్యం బకాయి ఉన్నట్టు అధికారులు లెక్కలు తేలిచారు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయకుండా పక్క దారి పట్టించారని సివిల్ సప్లై అధికారులు మిల్లు యజమానులైన ఇమ్మడి సోదరులపై ఫిర్యాదు చేసి విచారణ అనంతరం పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇమ్మడి సోమ నరసయ్య సోమయ్య లను అదుపులోకి తీసుకొని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు

# తీన్మార్ మల్లన్నకు భారీ మెజార్టీ ఖాయం

## డిసిసి ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు

మఠంపల్లి మే 28 ప్రజా జ్యోతి : నల్లగొండ-వరంగల్-ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.మండల కేంద్రంలో జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసిన పట్టభద్రులు అందరికీ ప్రత్యేక





ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, నియోజకవర్గ నాయకుడు మాలోతు నాగు నాయక్,చిలక గురవయ్య,మాజీ ఎంపిటిసి మేడి సామేలు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి జోజి, కుక్కల వెంకన్న, మాజీ సర్పంచ్ కురి కాశయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రిజర్వేషన్ తగ్గింపు కుట్రపై ప్రభుత్వం స్పందించాలి

## బంజారా ఉద్యోగుల సంఘం

## ఆర్డివో కార్యాలయం ఎదుట నిరసన, వినతి

మిర్యాలగూడ, మే 27,( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం జీఓ నంబర్ 33 ప్రకారం 30-9-2022 న అమలు పరిచిన గిరిజన 10 శాతం రిజర్వేషన్ అమలుపై కొందరు గ్రూప్ -1 అభ్యర్థులు కోర్టుకు వెళ్లడంతో పాత రిజర్వేషన్ 6 శాతం అమలు చేయాలని కోర్టు సూచించడాన్ని నిరసిస్తూ బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా



రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ తగ్గించేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని ప్రభుత్వం స్పందించి యదావిధిగా రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయడాన్ని వ్యతిరేకించడం తగదన్నారు. కోర్టు తీర్పుపై ప్రభుత్వం స్పందించి 10 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా ఉన్నత కోర్టులో దాఖలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు . రిజర్వేషన్లు తగ్గిస్తే విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగంలో తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రిజర్వేషన్ల తగ్గింపుపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల నాయక్, జైత్రం నాయక్, సీతారాం నాయక్,బాలు,వెంకన్న, దాస్య నాయక్,సురేష్,వెంకన్న, శశిధర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపాలిటీ 13వ వార్డులో వృధాగా పోతున్న నీళ్లు

## కంప్లేట్ ఇచ్చిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు





తిరుమలగిరి మే 27 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ అంబేద్కర్ నగర్ మెయిన్ బజార్ నుండి స్కూలు కు సమీపంలో గత రెండు నెలలుగా పైప్ లైన్లు డ్యామేజై వాటర్ వృధాగా పోతున్న విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోకుండా నీళ్లు కలుషితమై తిరిగి పైప్ లైన్ ద్వారా మంచినీళ్ల సరపరలో కలుస్తున్నాయని గత రెండు నెలలుగా అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేదని 13వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు వాపోతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు మేల్కొని పైప్ లైన్ విషయం లో చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు








# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

మిర్యాలగూడ, మే 27,( ప్రజా జ్యోతి ): నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, ఆయన తనయుడు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థాలు నాగార్జున డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సీడీ. రవికుమార్ స్థానిక బకాల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్న కాంగ్రెస్ మండల నాయకులు



తిరుమలగిరి మే 27( ప్రజా జ్యోతి) :ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా తమ తిరుమలగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చాగంటి రాములు సుంకరి జనార్ధన్ ధారావత్ జుంబిలాల్ కందుకూరి అంబేద్కర్ వేసి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సరళి పరిశీలించిన బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి

మఠంపల్లి, మే 27 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండల కేంద్రంలోని సోమవారం జరిగిన నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం పోలింగ్ ప్రక్రియ సరళిని బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి పరిశీలించారు. మాంట్ ఫోర్ట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద బిజెపి పార్టీ శిబిరాల వద్దకు చేరుకొని పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.తమ పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి అత్యధిక ఓట్లు పడుతున్నాయా లేదా అనే విషయాన్ని కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట బిజెపి మండల అధ్యక్షుడు దుండిగల ఎల్లయ్య,జిల్లా నాయకుడు బానోతు బాలునాయక్, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు రంగానాయక్,గిరిజన మోర్చా మండల నాయకుడు శివాజీ నాయక్,పుల్లయ్య,శివ,తదితరులు ఉన్నారు.





## పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

నల్లగొండ, మే 27, (ప్రజా జ్యోతి): నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ.. ఉద్యమ నాయకులు, పల్లె రంజిత్ కుమార్ , నాయనమ్మ పల్లె దేవకమ్మ మరణించడంతో... నల్గొండ లోని వారి నివాసంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ,వారి పార్థవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు లొడంగి గోవర్ధన్, తదితర నాయకులు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ గంగ దేవమ్మ తల్లి జాతర

### పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ మే 27, ( ప్రజా జ్యోతి): నల్గొండ పట్టణంలోని మర్రిగూడలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగ దేవమ్మ తల్లి ఉత్సాహేలల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు - పిల్లి రామరాజు యాదవ్. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్ రెడ్డి, మరి సత్తయ్య, దొండ మల్లేష్, దుబ్బాక



నగేష్, వంగూరి మహేష్,కన్నెబోయిన సంతు, మచ్చ భాను, సుంకరబోయిన సాయి, దుబ్బాక శివ మరియు తదితరులు పాల్గొన్నారు..

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు

### పెన్ పహాడ్ మండలంలో 73.79%నమోదు



పెన్ పహాడ్ ప్రతినిధి మే 27(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిసాయి.మండలం కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలలో ఓటర్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఎమ్మెల్సీ ఓటర్లు 2034గాను- 1501ఓట్లు పోలైనట్లు పోలింగ్ అధికారులు తెలిపారు.446 కేంద్రంలో 441మంది పురుషులు 200మంది స్త్రీలు 447కేంద్రంలో 621పురుషులు 239 స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73.79శాతం పోలింగ్ జరిగినట్లు స్పెషల్ ఆఫీసర్ అధికారి కవిత, ప్రొసీడింగ్ అధికారులు జావీడ్ మీరా తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్య, స్వప్న, పెన్ పహాడ్ ఎస్సై పెరిక రవీందర్ వారి సిబ్బందితో ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుచున్న

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### 67మోటార్ సైకిల్లు స్వాధీనము

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ ,మే 27, (ప్రజా జ్యోతి): గత కొంత కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లో నల్లగొండ, తిప్పర్తి, మిర్యాలగూడ, నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, భువనగిరి, మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని పిడుగురాళ్ల, దాచేపల్లి, చిలకలూరిపేట, యెడ్ల పాడు, మంగళగిరి, గుంటూరు ప్రాంతాల్లో బుల్లెట్ మరియు పల్సర్ మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడుచూ పోలీసులకు సవాలు గా మారిన (05) గురు సభ్యులు గల అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి పర్యవేక్షణ లో నల్గొండ-2 టౌన్ సీఐ. బి.డానియెల్ కుమార్ ఆధ్వర్యం లో నల్గొండ-2 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఆర్ .నాగరాజు మరియు హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, కానిస్టేబుల్ లు బాలకోటి, లింగస్వామి, మహేశ్ లు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.90 లక్షల విలువైన (20) బుల్లెట్ మోటార్ సైకిళ్ళ మరియు (47) పల్సర్ మోటార్ సైకిళ్ళు మొత్తం 67 బైకులు స్వాధీనము చేసుకున్నారు.

### నేరస్థుల వివరాలు.

1.తుపాకుల వెంకటేష్ s/o రాంబాబు, వయస్సు.30 సంవత్సరములు, కులము.ముదిరాజ్, వృత్తి.మార్కెటింగ్ r/o H.No.112-82, చిలకలూరిపేట గ్రామము మరియు మండలము, పల్నాడు జిల్లా. (ఇతనిపై గతములో ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు.475/2022 U/s.. 341,397,427 IPC ధారి ధోపిడీ కేసు కలధు. ఇట్టి కేసు నందు ఇతడు మూడు నెలలు ఒంగోలు జైలులో ఉండి ఏప్రిల్-2023 న బెయిల్ మీద బయటకు వచ్చినాడు)

2.గువ్వల శబరీష్ s/o మాల్యాద్రి, వయస్సు.26 సంవత్సరములు, కులము.బోయ, వృత్తి.వి-కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ సూపర్ వైసర్, కొంపెల్లి, హైదరాబాద్ r/o కనిగిరి గ్రామము మరియు మండలము, ప్రకాశం జిల్లా. (ఇతనిపై కందుకూరు పోలీసు స్టేషన్ ప్రకాశం జిల్లా నందు క్రైమ్ నెంబరు.178/2019 U/s. 454, 380 IPC కేసు కలదు.)

3.గుంజి అంకమ్మ రావు s/o రామయ్య, వయస్సు.25 సంవత్సరములు, కులము.వడ్డెర, వృత్తి.కూలీ r/o కావూరు గ్రామము, చిలకలూరిపేట మండలము, పల్నాడుజిల్లా. (ఇతని పై చిలకలూరి పేట రూరల్ P.S నందు 57/2024, U/s.379 IPC దొంగతనం కేసు నందు ఏప్రిల్-2024 లో నరసారావుపేట జైలు కి వెళ్ళి మే-2024 బెయిల్ మీద బయటకు వచ్చినాడు.

4.మెట్టుపల్లి శ్రీకాంత్ s/o యాదయ్య, వయస్సు.25 సంవత్సరములు, కులము.యాదవ, వృత్తి.ఆటో డ్రైవరు r/o జానపాడు గ్రామము, పిడుగురాళ్ల మండలము, పల్నాడు జిల్లా. (ఇతనిపై గతములో ప్రకాశం జిల్లా గిద్దలూరు పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు.475/2022 U/s.. 341,397,427 IPC ధారి ధోపిడీ కేసు కలధు. ఇట్టి కేసు నందు ఇతడు మూడు నెలలు ఒంగోలు జైలులో ఉండి ఏప్రిల్-2023 న బెయిల్ మీద బయటకు వచ్చినాడు)

5.ఆవుల వేణు s/o పోలయ్య, వయస్సు.25 సంవత్సరములు, కులము.చెంచు, వృత్తి.కూలి r/o కావూరు గ్రామము, చిలకలూరిపేట మండలము, పల్నాడు జిల్లా.

పై వాహనాల యొక్క మొత్తం విలువ రూ.90 లక్షలు

### నేరస్తులు నేరం చేయు విధానం :

పై నేరస్తులు రెండు ముఠాలుగా ఏర్పడి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నల్గొండ ,తిప్పర్తి ,మిర్యాలగూడ ,సూర్యపేట , భువనగిరి , పిడుగురాళ్ల, దాచేపల్లి ,చిలకలూరిపేట , యెడ్లపాడు,మంగళగిరి పట్టణాలలో రద్దీ గా ఉన్న ప్రదేశాలలో మరియు ఇంటి ముందు పార్కింగ్ చేసి ఉన్న బైక్ లను రెక్కి నిర్వహించి ఎవరికి అనుమానం రాకుండా నేరాలు చేస్తారు. వారిలో నేరస్థుడు A1 అయిన తుపాకుల వెంకటేష్ బైక్ యొక్క హాండిల్ లాక్ లను విరగొట్టి బ్యాటరీ వైర్లను కలిపి బైక్ లను స్టార్ట్ చేసి దొంగలించుకొని,అట్టి బైక్ ల నెంబర్ మార్చి అధే రంగు మరియు అదే కంపెనీ కి చెందిన మరొక బైక్ యొక్క నెంబర్ అమర్చుతారు. దీనివల్ల పోలీసు వాహనాల తనిఖీ లో దొరకాకుండా జాగ్రత్త పడతారు, తెలంగాణలో దొంగలించిన బైక్ లను ఆంధ్ర ప్రదేశ్ లో, ఆంధ్రప్రదేశ్ లో దొంగలించిన బైక్ లను తెలంగాణలో అమాయక ప్రజలను గుర్తించి వారికి తమ సొంత బైక్ అని చెప్పి, డబ్బులు అత్యవసరం గా అవసరం ఉన్నాయి అని మాయమాటలు చెప్పి మోసం చేసి వారిని నమ్మించి బైక్ లను తక్కువ ధర కు అమ్ముతారు. వీరిలో A2 అయిన గువ్వల శబరీష్ బైకులను దొంగలించే సమయం లో ఎవరైనా ఎదురు తిరిగితే వాళ్ళను డమ్మీ పిస్టల్ చూపించి భయ భ్రాంతులకు గురి చేయుటకు తన వద్ద పెట్టుకుంటాడు. A3 అయిన అంకమ్మ రావు మరియు %ూ%4 అయిన శ్రీకాంత్ దొంగిలించి తెచ్చిన బైక్ లను A1 మరియు A2 యొక్క ఆదేశాలతో నెంబర్ ప్లేట్లను మార్చి రహస్య ప్రదేశాలలో దాచి అట్టి బైక్ లను అమాయక ప్రజలకు అమ్ముతారు. ఆ విధంగా వచ్చిన డబ్బులను అంధరూ సమానంగా పంచుకుంటారు. తేదీ:26-05-2024 నాడు నల్గొండ పానగల్ బైపాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పై నేరస్థులు అనుమానాస్పదం గా కనిపించడం తో నల్గొండ-2 టౌన్ పోలీసులు పట్టుబడి చేసి నేరస్తుల నుండి బైక్ లు, మొబైల్ ఫోన్లు మరియు ఒక డమ్మీ పిస్టల్ ను స్వాదీన పరచుకోవడం జరిగింది.

పై నేరస్థులను అరెస్టు చేసి, బైక్ లను స్వాదీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులైన కె.శివరాం రెడ్డి, డి.ఎస్.పి, నల్గొండ, బి.డానియెల్ కుమార్ నల్గొండ-2 టౌన్ సీఐ, ఆర్.నాగరాజు, ఎస్ఐ నల్గొండ-2 టౌన్, మరియు G.విష్ణువర్ధన్ గిరి హెడ్ కానిస్టేబుల్, నల్గొండ-2 టౌన్ కానిస్టేబుల్ లు బాలకోటి, లింగస్వామి, మహేశ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.